

'పది'లో బాలికలదే హవా



- జిల్లాలో 87.25 శాతం ఉత్తీర్ణత
- బాలికలు 90.42, బాలురు 83.66 శాతం
- రాష్ట్రంలో 32వ స్థానం

ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లాలో బాలికలే పైచేయి సాధించారు. జిల్లాలో 87.25 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రాష్ట్రంలో 32వ స్థానంలో నిలిచింది. జిల్లాలో పదో తరగతి పరీక్షలకు 3,035 మంది బాలురు, 3445 మంది బాలికలు మొత్తం 6,480 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరయ్యారు. కాగా అందులో 2,539 బాలురు, 3,115 బాలికలు మొత్తం 5,654 మంది ఉత్తీర్ణత సాధించారు. 87.25 శాతంగా ఉత్తీర్ణత నమోదు అయింది. ఇందులో బాలురు 83.66 శాతం, బాలికలు 90.42 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో ఈ ఏడాది ఫలితాలను పరిశీలిస్తే ఉత్తీర్ణత శాతం పెరగగా రాష్ట్రంలో ర్యాంకింగ్ స్థానం తగ్గింది. గత ఏడాది 6,393 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఇందులో 5,325 మంది ఉత్తీర్ణత సాధించి 83 శాతం నమోదై రాష్ట్రంలో 31వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది 87.25 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా రాష్ట్రంలో 32వ స్థానంలో నిలిచింది.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో ఆసిఫాబాద్ మండల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన వర్షిత్ 566, సయ్యద్ ఉమేజా నాజ్ 561 మార్కులు సాధించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో చదివిన వరుణ్‌కుమార్ 561 మార్కులు సాధించాడు. బాబాపూర్‌లోని జ్యోతిబాపూలే బాలికల పాఠశాలకు చెందిన లిఖిత 556, ఐశ్వర్య 553 మార్కులు సాధించారు. పీటీజీ బాలుర గురు కుల పాఠశాలలో విష్ణువర్ధన్ 519 మార్కులు సాధించాడు. గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని 36 పాఠశాలల్లో 13 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

కాగజ్‌నగర్ టౌన్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ బలగల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల బాలురు-1లో విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. బి. జశ్వంత్ (553/600), పి. కౌశిక్ కళ్యాణ్ (550/600), సాయి చరణ్ (545/600), రామ్ చరణ్‌రెడ్డి (541/600), డి. మనోజ్ 520/600) మార్కులు సాధించి తమ సత్తా చాటారు. పాఠశాలలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ తెలిపారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లోని శ్రీ విశ్వశాంతి పాఠశాల హైస్కూల్‌లో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు, ఇందులో శ్రీ రాదే 563, డిహన్యశ్రీ 560, శ్రీ వర్ధన్ 556 నాగ రిత్విక్ 440 మార్కులు సాధించారు. అలాగే కేరళ హైస్కూల్‌లో 500 మార్కులు 13 మంది విద్యార్థులు సాధించారని, ఓ విద్యార్థి 572 మార్కులు సాధించాడని తెలిపారు. మండలంలోని 16 ప్రభుత్వ పాఠశాలల్లో 579 మంది విద్యార్థులకు 364 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో ప్రభాకర్ తెలిపారు. కేజీబీవీలో 38 మంది విద్యార్థులకు గాను 34 మంది, జడ్పీఎస్ఎస్ గజ్జిగూడలో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. పెట్రోలు పంపులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో రిష్మా తబుస్సం 551 మార్కులు సాధించిందని అధికారులు తెలిపారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలో పదో తరగతిలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో వేణుగోపాల్‌రావు తెలిపారు. డీపీఈపీ పాఠశాలలో 98 శాతం, ప్రైవేటు పాఠశాలలో 94 శాతం, లోనవెల్లి, వెంపల్లి, సిర్పూర్(టి) పాఠశాలలో 73 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని సాంఘిక బాలికల గురుకుల పాఠశాలకు చెందిన వై అనూష 582, గురుకులం బాలుర పాఠశాలకు చెందిన రాథోడ్ అభిషేక్ 541 మార్కులు సాధించారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో 84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 353 మంది విద్యార్థులకు 272 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వాంకిడి ఉన్నత పాఠశాలలో 192 మందికి 172 మంది, వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 59 మందికి 53 మంది, ఇందాని ఉన్నత పాఠశాల లో 16 మందికి 9 మంది, కిరిడి ఉన్నత పాఠశాలలో 21 మందికి 13 మంది, కేజీబీవీలో 38 మందికి 38 మంది, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 27 మంది 27 మంది ఉత్తీర్ణత సాధించారు.



వై అనూష 582/600 | పి వైష్ణవి 570/600 | వేణుకుమార్ 557/600

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండలంలో గోయగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మందికి 35 మంది, ఝరి ఉర్దు మీడియంలో 9 మందికి 9 మంది, కెరమెరి జిల్లా పరిషత్ పాఠశాలలో 80 మందికి 79 మంది, రాంజీగూడ ఆశ్రమ పాఠశాలలో 14 మందికి 14 మంది, అనార్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో 31 మందికి 31 మంది, హట్టి ఆశ్రమ పాఠశాలలో 54 మందికి 54 మంది, కేజీబీవీలో 37 మందికి 37 మంది, మోడి ఆశ్రమ పాఠశాలలో 76 మందికి 76 మంది ఉత్తీర్ణత సాధించారు. మోడి ఆశ్రమ పాఠశాలలో గీతాంజలి 530 మార్కులు సాధించింది.

పెంచికలపేట(ఆంధ్రజ్యోతి): మండలంలో 143 మం ది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 121 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీకి చెందిన పిఅంజలి 506 మార్కులు సాధించిందని ఎంఈవో రమేష్‌బాబు తెలిపారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలో పదో తరగతిలో 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 104 మందికి గాను 93 ఉత్తీర్ణులయ్యారు. సలుగుపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 35 మందికి 32 మంది, కేజీబీవీలో 35 మందికి 33 మంది, సోమిని ఆశ్రమ పాఠశాలలో 16 మందికి 16 మంది, బెజ్జూరు ఆశ్రమ పాఠశాలలో 47 మందికి 45 మంది, కుంటల మానేపల్లిలో 17 మందికి 17 మంది, సలుగుపల్లి ఆశ్ర మ పాఠశాలలో 22 మందికి 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సలు గుపల్లికి చెందిన అనిల్ కుమార్ 523, కేజీబీవీ విద్యార్థి కావేరి 522 మార్కులు సాధించారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండలంలో పదో తరగతిలో 93 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. చిన్నరాస్పెల్లిలో 98 శాతం, కేజీబీవీలో 87 శాతం, ఇట్యాలలో 98 శాతం, బీబ్రాలో 86 శతం, కుంచవెల్లిలో 87 శాతం, కల్వాడలో 95 శాతం, దహెగాంలో 87 శాతంతో పాటు సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. చిన్నరాస్పెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన తుమ్మిడి అజయ్ 531, కేజీబీవీ విద్యాలయానికి చెందిన, మారిశెట్టి అంజలి 531 కార్తీక్‌కుమార్ 530 మార్కులు సాధించారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలో పదో తరగతిలో 89.37 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో జయరాజు తెలిపారు. గాయత్రీ విద్యాల యానికి చెందిన పి వైష్ణవి 570 మార్కులు సాధించింది. వాసాల వేణుకుమార్ 557 మార్కులు, ఓడిల జశ్వంత్ 550 మార్కులు సాధించారని అధికారులు తెలిపారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండలంలో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. మయూరి విద్యాలయానికి చెందిన వర్షశ్రీ 578, కౌటాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన సాయికృష్ణ 559 మార్కులు సాధించారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థిని సాయిప్రియ 515, మొగడదగడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఆదె సరిత 505 , గురుడుపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని మహేశ్వరి 491 మార్కులు సాధించారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండలంలో పదో తరగతిలో విద్యార్థులు 96 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి మధుకర్ తెలిపారు. జైనూరు బాలికల ఆశ్రమ పాఠశాల, పోచంలొద్ది, మార్లవాయి బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో వంద శాతం ఫలితాలు వచ్చాయని చెప్పారు. రాసిమెట్ట బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో సెడ్మకీ ఆపర్ణ 547 మార్కులు సాధించిందని అధికారులు తెలిపారు.

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో మండలంలో మొత్తం ఆరు పాఠశాలల నుంచి 188 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 177 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో కుడ్మేత సుధాకర్ తెలిపారు. మహగాం పాఠశాల విద్యార్థిని ఉర్వెత అంకిత 523 మార్కులు సాధించింది.



జశ్వంత్ 550/600 | వర్షశ్రీ 578/600 | సాయికృష్ణ 559/600 | వరుణ్‌కుమార్ 561/600 | లిఖిత 556/600 | ఐశ్వర్య 553/600 | వర్షిత్ 566/600 | ఉమేజానాజ్ 561/600 | జశ్వంత్ 553/600 | కౌశిక్ కళ్యాణ్ 550/600 | శ్రీరాధే 563/600

ఎల్‌ఆర్‌ఎస్‌పై అనాసక్తి

- ముందుకు రాని దరఖాస్తుదారులు
- ముగిసిన రాయితీ గడువు



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే(ఫైల్)

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎల్ఆర్ఎస్‌పై దరఖాస్తుదారులు ఆసక్తి చూపలేదు. సొంతింటి కల సాకారం చేసుకోవాలని సామాన్య, మధ్యతరగతి ప్రజలు అనుమతి లేని వెంచర్లల్లో ప్లాట్లు కొనుగోలు చేశారు. వాటి క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఎల్‌ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరేషన్ స్కీమ్) పేరుతో అవకాశం కల్పించింది. గత ప్రభుత్వ హయంలో వెయ్యి రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. దీంతో జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయి. తాజాగా ప్రభుత్వం అనుమతి లేని వెంచర్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేస్తామని మార్చి 31వ తేదీ లోపు చేసుకునే వారికి ఎల్‌ఆర్ఎస్ రుసుంలో 25 శాతం రాయితీ కల్పి స్తామని జీవో విడుదల చేసింది. ప్రజల నుంచి సరైన స్పందన రాకపోవడంతో మళ్లీ ఏప్రిల్ 30 వరకు గడువు పెంచింది. గడువు పొడిగించినా జిల్లాలో 20 శాతం మాత్రమే పూర్తయింది.

జిల్లా వ్యాప్తంగా..

జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, 335 గ్రామపంచాయతీలో కలిపి మొ త్తం 7,733 దరఖాస్తులు అందాయి. 335 గ్రామపంచాయతీల్లో 4,186 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 910 మంది మాత్రమే ఎల్‌ఆర్ఎస్ రుసుం చెల్లించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 1,665 మంది దరఖాస్తు చేసుకోగా 237 మంది రుసుం చెల్లించారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 1,88 2 మంది దరఖాస్తు చేసుకోగా 279 మంది ఫీజు చెల్లించారు. చాలా మంది దర ఖాస్తు దారులు వెయ్యి రూపాయలు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా రుసుంను ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వేల రూపాయలు రుసుము చెల్లించాల్సి రావడంతో చాలా మంది ఆసక్తి చూపలేదని చెబుతున్నారు.

వ్యవసాయ క్షేత్రంలో పూజలు

బెజ్జూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం ఎల్కపల్లి గ్రామంలో బుధవారం అక్షయతృతీయ సందర్భంగా స్వాధ్యాయ పరివార్ ఆధ్వర్యంలో యోగేశ్వర కృషి క్షేత్రం(వ్యవసాయ చేను) పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయ ఆలయంలో స్వాధ్యాయ పరివార్ దేవతమూర్తులకు చిత్రపటాలతో యోగేశ్వరకృషి క్షేత్రానికి శోభాయాత్ర నిర్వహించారు. క్షేత్రంలో ఆధ్యాత్మిక వేత్త పాండురంగ శాస్త్రీ అటవలే దేవతామూర్తులకు పూజలు నిర్వహించారు. అనంతరం స్వాధ్యాయ పరివార్ రైతులు వ్యవసాయ పని ముట్లకు పూజలు నిర్వహించారు. అనంతరం ఎద్దులు, నాగళ్లకు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామాల నుచి స్వాధ్యాయ పరివార్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమి పూజ

రెబ్బెన, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ క్రాస్ రోడ్డు సమీపంలో 5వ తేదీన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హాజరవుతున్న బహిరంగ సభకు సంబంధించిన పనులకు గాను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి జాతీయ రహదారి 363 ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. కార్యక్ర మంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరవుతారని చెప్పారు. కార్యకర్తలు, నాయ కులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే హరీష్‌బాబు కోరారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ రీజనల్ అధికారి శివశంకర్, ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్ మణికుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'కృష్ణవేణి' విద్యార్థుల ప్రభంజనం



భార్గవి 567/600 | స్మృతి 557/600 | సాయి సోక్లా 555/600 | డి సాన్వి 555/600



పి స్పందన 549/600 | తమశ్రీ 539/600 | కె వాసవి 539/600

కాగజ్‌నగర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కరస్పాండెంట్ సురవర్ధన్ తెలిపారు. 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 38 మంది ఉత్తీర్ణత సాధించినట్టు వివరించారు. 37 శాతం విద్యార్థులకు 500 మార్కులు వచ్చినట్టు వివరించారు. భార్గవి 567, స్మృతి 557, సాయి స్లోకా 555, డి.సాన్వి 555, పి.స్పందన 549, తమ్మెశ్రీ 539, వాసవి 539 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్టు ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిష నర్ డీఎస్ చౌహాన్‌తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు, మిల్లులు, గోదాంలకు తరలింపు, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గోనె సంచులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు, గోదాం లకు వెంటనే తరలించాలని సూచించారు. సీఎంఆర్ డిఫాల్టర్ రైస్ మిల్లులపై చర్యలకు ఉపక్రమించాలని తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 కొను గోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు. జిల్లాలో ఇప్పుడే వరి కోతలు ప్రారంభమయ్యాయని, మే నెల మొదటి వారంలో ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖాధికారులు నర్సింహస్వామి, వినోద్, మార్కెటింగ్ శాఖాధికారి అస్నక్ హుస్సేన్ పాల్గొన్నారు.

బసవేశ్వర చరిత్ర భావితరాలకు అందించాలి

కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): హైందవ మతాన్ని సంస్కరించిన బసవేశ్వరుడి చరిత్ర భావితరాలకు అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి హాజరయ్యారు. బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో బాగేవాడి గ్రామంలో జన్మించిన బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో హైందవ మతాన్ని సంస్కరించిన వారిలో ప్రముఖుడని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ విభేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని చెప్పారు. లింగాయత ధర్మం స్థాపించి వచన సాహిత్యంతో కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ఏకం చేశారని అన్నారు. బసవేశ్వరుడు తన వచనాలను సులువుగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో బోధించేవాడని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెనకబడి తరగతుల సంక్షేమశాఖాధికారి సజీవన్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో తాగునీటి సమస్య

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- 35 కుటుంబాలకు ఒకటే బోరు
- మరమ్మతులకు గురైనా పట్టించుకోని అధికారులు



ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న కాలనీవాసులు

పెంచికలపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని కొండపల్లి మహారాజుల కాలనీవాసులను తాగునీటి సమస్య వెంటాడుతోంది. చేతి పంపు పాడైపోయి మిషన్ భగీరథ నీరు అందక పడరాని పాట్లు పడుతున్నారు. నిత్యం పక్క వీధుల్లోకి వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. మండలంలోని కొండపల్లి గ్రామంలో మహారాజుల కాలనీలో సుమారుగా 35 కుటుంబాలు ఉన్నాయి. కాలనీలో ఉన్న ఒక చేతి పంపు వారం క్రితం పాడైపో యింది. అయినా చేతి పంపు నుంచి సరిపడా నీరు అందడం లేదు.. దీంతో నిత్యం పక్క వీధుల్లో చేతి పంపులు, వ్యవసాయ మోటార్లపై ఆధార పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రెండు మూడు రోజులకు ఒక సారి గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీరు తీసుకొస్తున్నారు. కాలనీ మొత్తానికి నీరు సరిపోవడం లేదని చెబుతున్నారు.

అందని మిషన్ భగీరథ నీరు..

మిషన్ భగీరథ పథకం గ్రామంలో ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ కాలనీకి చుక్క నీరు అందలేదని కాలనీవాసులు చెబుతున్నారు. పైపు లైన్ ఏర్పాటు చేసినప్పటికీ నీటి సరఫరా కావడం లేదు. పలు మార్లు అధికారులకు సమస్యను వివరించినా పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

'నీట్' నిర్వహణకు కంట్రోల్ రూం ఏర్పాటు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 4వ తేదీన నీట్ పరీక్ష నిర్వహణ కోసం జిల్లా కేంద్రంలోని సమీకృత కలక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 287 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ -2025 పరీక్ష సంబంధిత వివరాలు, సహాయం, సందేహాల నివృత్తికి కంట్రోల్ రూం నంబరు 6304686505 ఏర్పాటు చేశామని తెలిపారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

రెబ్బెన, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీసీపీవో మహేష్ తెలిపారు. రెబ్బెన మండలం నార్లాపూర్‌లో బుధవారం మైనర్‌కు వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందడంతో అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాల మేరకు వివాహాన్ని నిలిపివేశారు. ఈ సందర్భంగా డీసీపీవో మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టప్రకారం నేరమని తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ ఝాన్సిరాణి, సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంచార వైద్యం

● పశువుల కోసం 1962 సేవలు ● జిల్లాకు రెండు వాహనాలు కేటాయింపు

బెజ్జూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మనుషులకు అత్యవసర సేవలు అందాలంటే 108కి ఫోన్ చేస్తే చాలు ప్రభుత్వ అంబులెన్స్ కుయ్ కుయ్‌మంటూ వస్తుంది. అదే తరహాలో పశువులకు సత్వర వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో 1962 నంబర్‌కు ఫోన్ చేస్తే సంచార వైద్యశాల వాహనం గ్రామాలకు చేరు కుంటోంది. అందులోని పశువైద్య సిబ్బంది పశువులు, గొర్రెలు, మేకలకు చికిత్స చేసి రైతులు, పెంపకందారులకు మందులు ఇచ్చి వెళ్తున్నారు.

ఈ సంచార వైద్యశాల వాహనాలు జిల్లాలో సేవలు అందిస్తున్నాయి. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు మెరుగైన వైద్యం అందించడమే వీటి లక్ష్యం. నియోజకవర్గానికి ఒకటి చొప్పున జిల్లా పరిధిలో రెండు వాహనాలు అందుబాటులో ఉన్నాయి. మారుమూల పల్లెల్లో ఉండే వారికి తమ జీవాలకు ఎదైనా ఆరోగ్య సమస్యలు వస్తే వాటిని మండల, జిల్లా కేంద్రాల్లోని పశువైద్యశాలలకు తరలించడం కష్టమైనదిగా ప్రభుత్వం గుర్తించింది. ఇందు కోసం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. ఏటా ఏప్రిల్ చివరి శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీని ప్రకారం ఈ నెల 26న పశువైద్య దినోత్సవాన్ని నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా..

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 28 పశువైద్యశాలలు ఉన్నాయి. ఇందులో 19ప్రాథమిక పశువైద్య కేంద్రాలు, ఏడు సబ్‌సెంటర్లు, రెండు ఏరియా పశువైద్య కేంద్రాలు ఉన్నాయి. జిల్లాలో ఆవులు 2,94,321, గేదెలు 46,674, గొర్రెలు 1,60,365, మేకలు 2,55,978పశువులు ఉన్నాయి. వీటికి ఏదైనా జబ్బు సోకినా, అత్యవసర వైద్యం కావాల్సి వచ్చినా 1962కు ఫోన్ చేస్తే చాలు పశువైద్య సేవల అంబులెన్స్ ఆ ఊరికి చేరుకుంటుంది. ప్రతి నియోజకవర్గానికి ఒక వెటర్నరీ అంబులెన్స్‌ను కేటాయించారు. దీని ప్రకారం జిల్లాలో రెండు వాహనాలు ఉన్నాయి. కానీ వైద్యులు, సిబ్బంది, మందుల కొరత వల్ల పూర్తిస్థాయిలో పశువులకు చికిత్స అందడం లేదు. అత్యవసర సమయాల్లో అందజేయాల్సిన మందులు లేక ప్రైవేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన పరిపస్థితులు ఉన్నాయి. కేవలం నట్టల నివారణ మందులు మినహా ఇతర వైద్యసేవలు దాదాపుగా అందుబాటులో లేవని రైతులు చెబుతున్నారు. వైద్యశాలల్లో సౌకర్యాలు లేక రైతులు, పశువుల పెంపకందారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.



రైతులకు మేలు చేసేందుకు..
డాక్టర్ సురేష్, జిల్లా పశువైద్యాధికారి, ఆసిఫాబాద్



రైతులకు మేలు చేసేందుకు పశుసంచార వైద్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా వాహనాలు కేటాయించింది. 1962నంబర్‌కు ఫోన్ చేస్తే అన్ని పని దినాలలో నిపుణులైన సిబ్బంది అందుబాటులో ఉంటారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంటాయి. రైతులు ఫోన్ చేయగానే పశువైద్య సిబ్బంది వారి ఊరికి వెళ్లి మూగ జీవాలకు చికిత్స అందిస్తారు. ఆర్థిక వెసులుబాటు లేని వారికి ఉపయోగకరంగా ఉంది. మారుమూల ప్రాంతాల్లో కూడా పశు వైద్య సేవలు అందుతాయి.

ఈదురుగాలుల బీభత్సం



కోయపల్లిలో లేచిపోయిన ఇంటి పైకప్పు రేకులు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): చింతలమానేపల్లి మండలం కోయపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందన ఆత్రం సౌమ్య, ఆత్రం కొండయ్య, పోరిశెట్టి బూదయ్య తదితరుల ఇంటి పైకప్పులు గాలికి ఎగిరిపోయాయి. ఇంటి పైకప్పులు లేచి పోవడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోయామని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

శిథిలావస్థలో ఎమ్మార్సీ భవనం



శిథిలావస్థకు చేరిన భవనం

సిర్పూర్(టి), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం శిథిలావస్థకు చేరి వర్షాకాలంలో భారీ వర్షాలకు కుప్పకూలే పరిస్థితులు నెలకొ న్నాయి. మండలంలోని 56 పాఠశాలలకు చెందిన 153 మంది ఉపాధ్యాయులు వారి శిక్షణ తరగతులు, ప్రత్యేక సమావేశాలు, గుణాత్మక విద్యావిదానంపై అవగాహన సదస్సులు నిర్వహించలేక పోతున్నారు. శిక్షణ కాలంలో సమీపంలోని రైతు వేదిక, ఎంపీడీవో సమావేశ గది, జడ్పీహెచ్ఎస్ క్లాస్‌రూంలను అత్యవసర సమయాల్లో వినియోగించుకుం టున్నారు. పక్కా భవనం లేక పోవడంతో ఏటా ప్రభుత్వం సరఫరా చేసే ఉచిత పాఠ్య పుస్తకాలు, ఇతర సామాగ్రి ఉంచడానికి సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఈ భవనం మండల కేంద్రంలోని దివ్యాంగుల పాఠశాలలు కొనసాగుతున్నది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎంఆర్సీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంపై ఎంఆర్సీ కార్యాలయ సిబ్బందిని వివరణ కోరగా తమకు పక్కా భవనం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఉన్నతాధికారులు నివేదిక అందజేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ విద్యా సంవత్సరం అయినా ఎమ్మార్సీ భవనం నిర్మించడానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నిధులు మంజూరుకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న అదనపు కలెక్టర్ డేవిడ్

ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రైతులకు నిషేధిత, నకిలీ పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే సంబంధిత షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో బుధవారం అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావులతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులకు విత్తన నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రైతులు వానాకాలం సీజన్‌కు సంసిద్ధమవుతున్నారని చెప్పారు. జిల్లాలో 70 శాతం పత్తి సాగు ఉంటున్నందున రైతులకు నకిలీ, కల్తీ, నిషేధిత పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో విక్రయించకూడదని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి విక్రయించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నో ఆశలతో రైతు పంట వేసుకునే నష్టం వాటిల్లితే ఇబ్బందులు పడుతారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో పత్తి విత్తనాలు మొలకెత్తక పోతే ఆ కుటుంబం అప్పులలో దిగజారిపోతుందని అన్నారు. జిల్లాలో విత్తన విక్రయ షాపుల యజమానులు ప్రభుత్వ అనుమతి పొందిన గుర్తింపు ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు. ఆ మందుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అధిక ధరలకు విక్రయించకూడదని, ప్రతి షాపు యజమాని షాపులో స్టాక్ రిజిస్టర్, ధరల పట్టిక, రశీదు రిజిస్టర్, ఈ-పాస్ మిషన్ తప్పకుండా నిర్వహించాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై కంపెనీల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని డివిజన్‌లో పోలీసు, రెవెన్యూ, వసవయా శాఖాధికారులతో టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా నకిలీ నిషేధిత పత్తి విత్తనాల విక్రయాన్ని నియంత్రిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామంలో బుధవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడుచుకోవాలని సూచించారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నేడు పేదలకు హక్కులు పొందుతున్నారని చెప్పారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భీం సైనిక్ సభ్యులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, బీజేపీ నాయకులు నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలీబీన్ అహ్మద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేణి మల్లేష్, మాజీ సర్పంచ్ అరుణ, నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు



కలెక్టరేట్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో కుల వ్యవస్థను వ్యతిరేకించి ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు బసవేశ్వరుడని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన బసవేశ్వరుని జయంతి వేడుకలు ఘనం నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ సభావాత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా అధికారులు. కుల సంఘాల ప్రతినిధులతో కలిసి బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు సాధువు సామాజిక సంస్కర్త బసవేశ్వరుడు పుట్టినరోజును బసవ జయంతిగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

మంచిర్యాలక్రైం, (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులను కలెక్టర్ కుమార్ దీపక్ అభినందించారు. మోడల్ స్కూల్‌లో చదివి అత్యుత్తమ మార్కులు సాధించి మోడల్‌స్కూల్‌లో వన్నెతెచ్చారు. నల్ల చరణ్ 571/600, దుర్గం నక్షత్ర 566/600, కోడూరి ఆరాధ్య 563/600 అత్యుత్త మ మార్కులను సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీఆర్‌పీఎఫ్ జవాన్ మృతి

భీమారం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భీమారం మండల కేంద్రానికి చెందిన రామల సాగర్ (29) అనే సీఆర్ పీఎఫ్ జవాన్ గుండెపోటుతో మంచిర్యాలలో మృతిచెందాడు. సాగర్ మూడు నెలల కిందట ఆర్మీ జవాన్‌కు ఎంపికై ట్రైనింగ్‌లో ఉన్నాడు. ఇటీవల సెలవులపై ఇంటికి రాగా హార్ట్ ఎటాక్‌తో మృతి చెందాడని స్థానికులు తెలిపారు. దీంతో కుటుంబీకులు రోధించిన తీరు అందరిని కంటతడిపెట్టించింది. మండలంలోని పలువురు గ్రామ స్థులు, స్నేహితులు మృతుడికి సంతాపం తెలిపారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

మందమర్రిటౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మికులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజుకుమార్, డిప్యూటి జనరల్ సెక్రటరి ముస్కె సమ్మయ్య అన్నారు. ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో రాజకీయజోక్యం రోజురోజుకు పెరిగిపోతుందని, దీని వల్ల సంస్థకే తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. సింగరేణి మనుగడ కొనసాగాలంటే తప్పనిసరిగా నూతన గనులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఆ ఏరియాలలో ప్రజాభిప్రాయసేకరణ పూర్తయిన గనులపై యాజమాన్యం దృష్టి సారించాలని కోరారు. సమావేశంలో బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఏరియా కార్యదర్శి భీమనాథుని సుదర్శన్, నాయకులు కంది శ్రీనివాస్, బానయ్య, సత్యనారాయణ, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, దినేష్, రాజేశ్వర్‌రావు, సంపత్ పాల్గొన్నారు.

30 పోలీసు యాక్టు అమలు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల దృష్ట్యా మే 1 నుంచి 31 వరకు జిల్లా అంతటా 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 30 పోలీసు యాక్టు అమలులో ఉన్నందున ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా, బహిరంగ సభలు తదితర ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదన్నారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి గొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగి ఉండకూడదని ఎస్పీ తెలిపారు.

శ్రీరాంపూర్ ఏరియాలో 93 శాతం బొగ్గు ఉత్పత్తి



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం ఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ నెలలో శ్రీరాంపూర్ ఏరియాలో 93శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. జీఎం కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. భూగర్భ గనుల్లో 84 శాతం, ఉపరితల గనుల్లో 95 శాతం ఉత్పత్తి వెలికితీశామన్నారు. ఆర్కే న్యూటెక్ గని 105శాతం, ఆర్కే 6 గని 102శాతం, శ్రీరాంపూర్ ఓసీపీ 126 శాతంతో ముందంజలో నిలిచినట్లు చెప్పారు. ఇందారం ఓసీపీలో యంత్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల 28శాతం మాత్రమే వచ్చింద న్నారు. అయితే ఉత్పత్తి అయిన బొగ్గును 137 రేకుల ద్వారా వినియోగదారులకు సరఫరా చేసినట్లు తెలిపారు. వచ్చే నెలల 100శాతం ఉత్పత్తి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎండీ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా 64 కొత్త చెరువులు నిర్మించనుండగా, 34 చెరువులను పునరుద్ధరించనున్నట్లు వివరించారు. వీటికి సీఎస్ఆర్ నిధులు వినియోగిస్తామన్నారు. వేసవిలో కార్మిక కుటుంబాలకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామన్నారు. కార్మికులకు ఇబ్బందులు కాకుండా చూస్తామన్నారు. ఈ నెలలో 19 మందికి కారుణ్య నియామక పత్రాలు అందించామని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) అరవిందరావు, ఎస్ఈ(ఐఈడీ) కిరణ్ కుమార్, సీనియర్ పీవో కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాలు సహకరించాలి



మాట్లాడుతున్న జీఎం దేవేందర్

మందమర్రిటౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ అభివృద్ధికి కార్మిక సంఘాలు తప్పనిసరిగా సహకరించాలని మందమర్రి జీఎం దేవేందర్ అన్నారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ఎప్పుడు చొరవచూపుతుందని చెప్పారు. సంస్థ ప్రగతికి కార్మికులు, సంఘాలు వెన్నుముక కలాంటి వారని తెలిపారు. కార్మిక సమస్యలు అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యే దిశగా చొరవచూపాలని కోరారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు ఏఐటీ యూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, పీఎం శ్యాంసుందర్, డీజీఎం ఐఈడీ రాజన్న, డీజీఎం ఈఅండ్ఎం వెంకటరమణ, కేకే5గ్రూపు ఏజెంటు రాంబాబు, సివిల్ ఎస్ఈ రాము, రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డీవైసీఎంఓ ప్రసన్నకుమార్, ఏఐటీయూసీ నాయకులు వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటల పనులను వేగవంతం చేయాలి

జైపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఓసీపీ గని ప్రాంగణంలో నిర్మిస్తున్న నీటి కుంట నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ అన్నారు. నీటి కుంట పనులను బుధవారం పరిశీలించి నీటి కుంటకు బలరామ జలానిధిగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా నీటి కుంట నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఓసీపీ గని ఆవరణలో నిర్మిస్తున్న నీటికుంటను 0.55 హెక్టార్లు ఉంటుందని చెప్పారు. ఇందులో 33 లక్షల గ్యాలన్ల నీటిని నిల్వ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఓసీపీ ప్రాజెక్టు అధికారి ఏవీ రెడ్డి, డీజీఎం సివిల్ ఆనంద్‌కుమార్, గనిమేనేజర్ రవికుమార్, గని ప్రాజెక్టు ఆఫీసర్ రామకృష్ణరావు, ఎన్విరాన్ మెంటల్ అధికారి హనుమాన్‌గౌడ్, రక్షణాధికారి సతీష్, సర్వే అధికారి రామ్మోహన్ పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం

ఉద్యోగుల కృషి అభినందనీయం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణి అభివృద్ధికి ఉద్యోగులు చేస్తున్న కృషి అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. రామగుండం రీజియన్ జీఎం(రక్షణ)గా పనిచేసి రిటైర్ అయిన కెహెచ్ఎన్ గుప్తా, శ్రీరాంపూర్ ఏరియా రక్షణాధికారిగా పనిచేసి రిటైర్ అయిన ఎ శ్రీధర్ రావులను జీఎం కార్యాలయంలో బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులను గనులపై బుధవారం సన్మానించారు. శ్రీరాంపూర్ ఓసీపీలో ప్రాజెక్ట్ అధికారి టి శ్రీనివాస్ రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. మేనేజర్ ఐ శ్రీనివాస్, ఏఐటీయూసీ సంయుక్త కార్యదర్శి చంద్రమోహన్, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, రక్షణాధికారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ఆర్కే 6 గనిపై రిటైర్డ్ ఉద్యోగులను మేనేజర్ ఈ. తిరుపతి సన్మానించి, జ్ఞాపికలు, సంస్థ నుంచి రావాల్సిన టర్మినల్ బెనిఫిట్స్ అందజేశారు. రక్షణాధికారి శ్రీనివాస్, సంక్షేమాధికారి సురేందర్, పిట్ కార్యదర్శి సంఘం సదానందం, తదితరులు పాల్గొన్నారు. టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఓసీపీ, శ్రీరాంపూర్ సీహెచ్‌పీ, ఇందారం 1ఏ, ఎస్ఆర్‌పీ 3 గనులపై రిటైర్డ్ కార్మికులను సన్మానించారు.

సీఎస్‌కు సింగరేణి సీఎండీ శుభాకాంక్షలు



పుష్పగుచ్ఛం ఇస్తున్న సీఎండీ బలరాం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర నూతన చీఫ్ సెక్రటరీగా నియమితులైన కె రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ ఎన్ బలరాం శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సమయంలో సింగరేణి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా తన సేవలందించారని, సంస్థ అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సింగరేణికి సహకారం అందించాలని కోరారు.

పిల్లలూ.. జర భద్రం



పై చదువుల కోసం పట్టణాలకే పరిమితమైన విద్యార్థులు వేసవి సెలవుల నేపథ్యంలో సొంతూరు, పల్లెటూరిలోని అమ్మమ్మల ఇండ్లకు వెళ్తుంటారు. పల్లె అందాలతో పాటు చెరువులు, కుంటలు, మోటబావులు యువకులను ఎక్కువగా ఆకర్షిస్తుంటాయి. ఎండ వేడి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు యు వకులు చెరువులు, కుంటలు, బావులను ఆశ్రయించి ఈత సరదా తీర్చుకుంటారు. కాని ప్రాథమిక స్థాయిలో నీటి లోతు తెలియక చాలా మంది యువకులు నీళ్లలో మునిగి మృత్యువాతకు గురై తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగుల్చుతున్నారు. ఇలా ప్రతి ఏటా వేసవిలో జిల్లా వ్యాప్తంగా 20 మందికిపైగా యువకులు నీటమునిగి చనిపోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

ఈతరాకుండా నీళ్లలోకి వెళ్లకూడదు. నీటి లోతు, నీళ్ల గురించి తగినంత అవగాహన కలిగి ఉండాలి. నిపుణుల పర్యవేక్షణలో ఈత నేర్చుకోవాలి. నీటి ప్ర మాదాల బారిన పడినప్పుడు ఇతరుల సాయం కోరా లి. చెవుల్లోకి నీరు వెళ్లకుండా ఇయర్ ప్లగ్‌లు వాడాలి. నీటి మడుగుల్లోకి, చెరువు, కుంటల్లోకి ఈతకు వెళ్లకపోవడమే మంచిది. జలపాతాల వద్ద సెల్ఫీల కోసం ఎక్కువగా ఆరాటపడి నీటి లోతుల్లోకి వెళ్లరాదు. మో టబావుల్లో దూకరాదు. నీటిలో పుట్‌బాల్ పైపు, బండ రాళ్లు, ఇనుపచువ్వలు గుచ్చుకొని చనిపోయే ప్రమా దం ఉంటుంది. నీళ్లలో ఈదాలనుకునేవారు రబ్బరు ట్యూబ్ సహాయంతో, బెలూన్ సాయంతో నీళ్లలో ఈత నేర్చుకోవచ్చు.



వేసవి సెలవులు విషాదంతో ముగియరాదు...

చెరువులు, కుంటలు బావుల్లోకి ఈతకు వెళ్లవద్దు

తల్లిదండ్రుల అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ

బడి పిల్లలకు ఈ నెల 24 నుంచి ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. జూన్ 12న తిరిగి బడులు పునః ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవులు పిల్లలకు ఆనందం, హుషారు తెప్పిస్తాయి. కానీ పిల్లలను సంరక్షించడం లో తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మలకు తలకు మించిన భారం అవుతుంది. హైస్కూలు కాలేజీ విద్యార్థులు వేసవి సెలవులు ఎంజాయ్‌గా గడిపి తీపి జ్ఞాపకాల కోసం విహారయాత్రలు, వినోదాల కోసం వివిధ పర్యటనలు చేస్తుంటారు. కానీ మితిమీరిన వినోదం విహారయాత్రలు విషాదంతో ముగుస్తాయి. వేసవి సెలవులు విషాదంతో ముగియకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సెలవులను మధుర జ్ఞాపకాలుగా మిగిల్చుకోవచ్చంటున్నారు నిపుణులు.

- కాసిపేట,ఆంధ్రజ్యోతి



ఇండోర్ గేమ్స్ ఎంతోమేలు..

పిల్లలు ఎండ వేడిమి ఉక్కపోతకు ఇంట్లో ఉండడానికి అస్సలు ఇష్టపడరు. కానీ వారికిష్టమైన ఆటలను తెలుసుకొని అమ్మానాన్న ఆ ఆటలపై ప్రోత్సహించాలి. చెస్, క్యారమ్, అష్ట చెమ్మ లాంటి ఇండోర్ గేమ్స్ ఆడించాలి. ఎక్కువగా పిండి వంటలు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలి. సామూహిక పఠనాలు చేయించడం వల్ల పిల్లల్లో పఠనాసక్తిని పెంచుతాయి. పిల్లల్లో అంతర్గతంగా దాగి ఉన్న ఆట పాటలు, డ్రైవింగ్ కళలను గుర్తించి ఆ రంగంలో శిక్షణను ఇప్పించాలి. కంప్యూటర్ కోచింగ్, ఉన్నత చదువులకు కావాల్సిన మెటీరియల్ కలెక్ట్ చేసుకోవడంతో పాటు గ్రామ స్థాయిలో స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా సంస్థల్లో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. ఇలాచేయడం ద్వారాపిల్లల్లో కొత్త అనుభూతి కలిగి కొత్త విషయాలు నేర్చుకుంటారు. ముఖ్యంగా పిల్లలను మొబైల్ ఫోన్‌లకు బానిసలు కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి.

సెల్ఫీలతో ప్రమాదం..: బాకి కిరణ్, గజ ఈతగాడు ముత్యంపల్లి



చెరువులు, కుంటలు, బావుల్లో నీళ్లను చూడగానే ప్రతీ ఒక్కరికీ నీళ్లలోకి దిగి ఈతకొట్టాలనిపిస్తుంది కాని నీటి లోతును అంచనా వేయకుండా నీళ్లలోకి దిగి ప్రాణా లు పోగొట్టుకుంటున్నారు. కొందరు యువకులు సెల్ఫీల మోజులో పడి నీటి కుంటలు, జలపాతాల వ ద్ద ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. వేసవిలో నీరు ఇంకిపోయి బురద మేటలు పేరుకుపోతాయి. నీటిలోకి దిగగానే కూరకుపోతున్నారు. నీరు నిల్చిన చోట తుంగ నిండిపోయి నీచు పెరుగుతుంది. నీళ్లలోకి దిగినప్పుడు కాళ్లను చుట్టుకొని బయటకు వెళ్లకుండా చేసి ఊపిరి ఆడకుండా యువకులు చనిపోతారు. తగు జాగ్రత్తలతోనే నీటి ప్రమాదాల బారి నుంచి పి ల్లలను కాపాడుకోవచ్చు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి.. : శశిధర్ రెడ్డి, సీఐ, మందమర్రి



వేసవి సెలవుల్లో ఇంటికి వచ్చిన పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. అమ్మానాన్నలకు తెలియకుండా పిల్లలను బయటకు పంపొద్దు. పి ల్లలు ఇంటిలో ఉండి ఆడుకొనే ఆటలను నేర్పించాలి. చెరువులు, కుంటల్లోకి ఈతకు వెళ్లొద్దు. ఈత మంచి వ్యాయామమే కానీ నిపుణుల పర్యవేక్షనలో స్విమ్మింగ్ పూల్‌లో ఈత నేర్చుకోవాలి. చెరువుల్లో ప్రమాదాల్లో చిక్కుకుపోయిన వెంటనే ప్రథమ చికిత్స అందించాలి. గుండె కొట్టుకుంటే పీసీఆర్ చేయాలి. వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలి.

ఐక్యతకు నిదర్శనం మే డే..

(5వ పేజీ తరువాయి)

ఇండియాలో కంపెనీలు పెడుతూ కార్మికులతో 10 నుంచి 12 గంటల వకు పని చేయించే వారు. ఇప్పటికీ దేశంలో అక్కడక్కడ ఈ శ్రమ దోపిడీ కనిపిస్తుంటుంది. వివిధ రంగాల్లో విద్యావంతులైన యువత నేడు అధిక శ్రమదోపిడీకి గురవుతూనే ఉన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు శ్రమదోపిడీ సర్వసాధారణం. కార్మిక చట్టాలను పారిశ్రామిక రంగంలో అమలు కోసం పోరాటం అవసరం. ప్రభుత్వాలు కాంట్రాక్టు, పార్ట్ టైం ఉద్యోగాల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్ విధానంలోనూ కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. పైగా ప్రభుత్వరంగంలో పని చేసే ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తూ కాంట్రాక్టీకరణ చేపడుతున్నారు. ప్రైవేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తగ్గుముఖం పడుతోంది. ఫలితంగా శ్రమదోపిడీ పెరుగుతోంది. ప్రపంచీకరణ వల్ల వందల ఏళ్ల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా నేడు అమలుకు నోచుకోవడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా 1886 లో ఆరంభమైన ఈ ఉద్యమం నేటితో 139 ఏళ్లు పర్తి చేసుకోనుంది.

మే డే ఏర్పాట్లలో కార్మికులు...

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు సంఘటిత, అసంఘటిత కార్మికులు సన్నద్ధం అవుతున్నారు. వివిధ రంగాలకు చెందిన కార్మికులతో వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో బుధ వారం జిల్లా వ్యాప్తంగా భారీ ర్యాలీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సింగరేణి గనులు, మున్సిపల్ కాం ట్రాక్ట్ కార్మిక సంఘం, హమలి సంఘం, ఇఫ్టూ, ఐఎన్‌టీయూసీ, కూరగాయల కార్మిక సంఘం, సీపీఐ, ఆధ్వర్యంలో ఆయా సంఘాలకు చెందిన కార్మికులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొననున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణాశాఖతో కలిసి పని చేయాలి..

క్రైమ్ మీటింగ్‌లో కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

కోల్‌సిటీ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, రోడ్డు సేఫ్టీ విభాగంలో కలిసి పని చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే కారణాలను విశ్లేషించాలని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులతో ఆయన క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లు, డివిజన్లు, జోన్ల వారీగా పెడింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, విచారణ, చార్జిషీట్లు, తదితర స్థితి గతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి తగ్గట్టుగా దొంగతనాలకు జరుగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ చేయాలన్నారు. ప్రధాన నేరాలకు పాల్పడిన వారిని గుర్తించడంతో పాటు చోరీ కేసుల్లో శిక్ష అనుభవించి జైలు నుంచి బయటకువచ్చే దొంగలపై నిఘా పెట్టాలన్నారు. నూతన చట్టాలు, సీసీటీఎన్ఎస్ 2.ఓలో భాగంగా నేరాల విచారణ, దర్యాప్తు నిరూపణలో పోలీసులపై నమ్మకం, భరోసా కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమన్లు పంపిణీ చేసిన తరువాత వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పోలీస్‌శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవరిస్తే శాఖపరంగా చర్యలు తప్పవదన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సీ రాజు, ఎస్‌బీ ఏసీపీ రాఘవేంద్రరావు, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అన్యాయం

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న దివాకర్‌రావు

లక్షెట్టిపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రైతులు కష్టపడి చమటోర్చి పండించిన ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు ఐదు కిలోల దండి కొడుతున్నారని ఇది చాలా అన్యాయం అన్నారు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు. బుధవారం లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు ఏలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని చెప్పినా కేంద్రం నిర్వాహకులు మాత్రం సంచికి రెండు కిలోల చొప్పున కోత విధించడం సరికాదన్నారు. వెంటనే అధికారులు కేంద్రం నిర్వహకులపై చర్యలు తీసుకుని ఏలాంటి తరుగు లేకుండా సంచికి సంచి బరువు వేసి తూ కం చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, గుల్లకోట మాజీ సర్పంచ్ గోళ్ల రవీందర్‌తో పాటు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో పీసా యాక్టు ప్రకారం

లబ్ధిదారులను ఎంపిక చేయాలి

కాసిపేట, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా యాక్టు 1996 నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధదారులను ఎంపిక చేయాలని కోరుతూ ఆదివాసీ తుడుందెబ్బ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో సత్యనారాయణసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు పెంద్ర హనుమంతు మాట్లాడుతూ కాసిపేట మండలంలోని ఏజెన్సీ పంచాయతీల్లో పీసా నిబంధనలను అనుసరించి గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభల్లోనే ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సంద్ర భూమన్న, ప్రధాన కార్యదర్శి తిరుపతి, గణపతిలు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలు పాటించి ఎన్నికలు నిర్వహించాలి

కాసిపేట, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): హైకోర్టు ఆదేశాలు అనుసరించి దేవాపూర్ అదాని సిమెంట్ కంపెనీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ బుధవారం ఆదిలాబాద్ డీసీఎల్ కార్యాలయంలో ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి తత్రబీంరావు మాట్లాడుతూ గతంలో ఎన్నోసార్లు ఎన్నికలు నిర్వహించాలని వినతిపత్రాలు ఇచ్చామన్నారు. యాజమాన్యం గుర్తింపు సంఘం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఐదేళ్లు గడిచిన ఎన్నికలు నిర్వహణ జరగడం లేదన్నారు. హైకోర్టు ఆదేశాల అనుసరించి అదాని సిమెంట్ కంపెనీ వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. యూనియన్ నాయకులు ఎనగందుల శ్రీనివాస్, రాజయ్య, రొడ్డశేఖర్, తిరుపతి, గంగారాం పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తకు ఆర్థికసాయం

దండేపల్లి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కాంగ్రపు మల్లేష్ కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం అందించారు. మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ సీనియర్ నాయకులు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే తనయుడు నడిపల్లి విజిత్ రావు బుధవారం మృతుడి కుమారుడు కాంగ్రపు నరేష్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో మృతుని కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల నగదును అందించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ప్రెసిడెంట్ అక్కల రవీందర్, మాజీ సర్పంచ్ బుచ్చన్న ఉన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

గర్మిళ్ల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : జమ్ముకాశ్మీర్‌లో దాడులను ఖండిస్తూ ఈ నెల 3న మంచిర్యాల పట్టణ బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆర్ఎస్ఎస్, హిందూ సం ఘాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాలలో వారు మాట్లాడుతూ వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని సూచించారు. బంద్ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం బంద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో నాయకులు నర్సయ్య, బాపూజీ, రవీందర్ పాల్గొన్నారు.

పెన్‌డౌన్ చేస్తూ ఎంపీడీవోకు వినతి

చెన్నూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బం దికి మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని బుధవారం ఈజీఎస్ పెన్ డౌన్ చేస్తున్నట్లు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మోహన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. ఈ నెల 3 వరకు పెన్ డౌన్ చేస్తున్నట్లు తెలిపారు. అప్పటికి వేతనాలు ఇవ్వకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో గంగాభవానీ, ఈసీ చంద్రశేఖర్, సీవోలు సతీష్, రాజేందర్, టీఏలు వెంకటేష్, రవీందర్, రవి పాల్గొన్నారు.

‘పది’ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

మంచిర్యాల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : జన్నారంలోని రాఘవేంద్ర లిటిల్ హార్ట్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మల్యాల శైనిత 577 సాధించి మండలంలో 2వ స్థానంలో నిలిచింది. సిరివెన్నెల 563, గంగోత్రి 559, అభిరామ్ 557, సహస్ర 555, మానస 551 మార్కులు సాధించారు. మొత్తం 29 మంది విద్యార్థులకు 23 మంది 500లకు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత చంద్రశేఖర్, కరెస్పాండెంట్ సంపత్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, డీన్ హేమలత అభినందించారు.

నెన్నెల: పదోతరగతిలో మండల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఐదు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బాగాంధీ విద్యాలయం, చిత్తాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి మొత్తం 190 మందికి 180 మంది పాసయ్యారని ఎంఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. నెన్నెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గంగిశెట్టి అశ్విత 536 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఆవడం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి మిర్యాల సాయికృష్ణ 524 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. పదో తరగతి ఫలితాల్లో కుశ్నపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించింది.

వేమనపల్లి : మండలంలో మొత్తం 177 మంది విద్యార్థులకు 176 మంది ఉత్తీర్ణులయ్యారు. వేమనపల్లి గిరిజన ఆశ్రమపాఠశాల విద్యార్థి కామెర అంజన్న 539 మార్కులు సాధించి మండల టాపర్‌గా, చెవ్వ సాకేత్ 529 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. వేమనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 36 మందికి 36 మంది, నీల్వాయి కస్తూర్బాలో 36 మందికి 36 మంది, నీల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 44 మందికి 44 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులను ఎంఈవో శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

కోటపల్లి : మండల వ్యాప్తంగా పది పాఠశాలల్లోని 285 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 278 మంది ఉత్తీర్ణత సాధించారు. ఐదు పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత లభించింది. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాలలో 84 మంది, సిర్సా పాఠశాలలో 24 మంది, కస్తూర్బాగాంధీ పాఠశాలలో 35, పారుపెల్లి ఉన్నత పాఠశాలలో 20, మల్లంపేట పాఠశాలలో ముగ్గురికి ముగ్గురు ఉత్తీర్ణులయ్యారు. కోటపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 16 మంది, అన్నారం పాఠశాలలో 8 మంది, నక్కలపల్లి పాఠశాలలో ముగ్గురు, దేవులవాడ పాఠశాలలో 40 గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 45 మంది ఉత్తీర్ణత సాధించారు.

●పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. పి.అంజలిదేవి 568



మార్కులతో మండల టాపర్‌గా నిలువగా ఇదే పాఠశాలకు చెందిన అశ్విత్ 545, శ్రీవల్లి 540, సాయి వర్షిత్ 532, తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఇదే పాఠశాలకు చెందిన బి. హర్షిత 526, సిద్దార్థనాయక్ 523, శ్రీహర్షిణి 504 మార్కులు సాధించారు. ప్రిన్సిపల్ రాజశేఖర్ అభినందించారు.

జైపూర్ : జైపూర్‌లోని గురుకుల సాంఘీక సంక్షేమ పాఠశాలలో కౌశిక్ వి నే విద్యార్థి 600 మార్కులకు 531 మార్కులు, కోటపల్లి గురుకుల పాఠశాల విద్యార్థి రంజిత్ 537, జైపూర్ కేజీబీవీలో రిషితకు 529, జైపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన నక్షత్రకు 523 మార్కులు వచ్చినట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. శెట్‌పల్లిలోని సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి సంజనకు 523 మార్కులు వచ్చినట్లు తెలిపారు.

లక్షెట్టిపేట: మండలంలో 97.54శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో హెలెన్ డార్థి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈఫలితాల్లో స్థానిక గుడ్‌షెపర్డ్ పాఠశాలకు చెందిన మహతి 577మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలించిందన్నారు. బాలికల గురుకులానికి చెందిన గోళ్ల శృతిక 563, త్రినిత 561. ఉప్పు వైష్ణవి 557మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

తాండూర్ : తాండూర్ మండలంలో పదవ తరగతి ఫలితాల్లో మొత్తం 394 మంది విద్యార్థులకు 384 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో మల్లేశం తెలిపారు. 97 శాతం నమోదైందన్నారు. తంగళ్లపల్లి, తాండూర్, మహాత్మాజ్యోతిబాపూలే. విద్యా భారతి, సెయింట్ థెరిస్సా పాటశాలలు వంద శాతం ఫలితాలు సాధించాయని తెలిపారు. మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలకు చెందిన చాటే హర్షవర్ధన్ 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా విద్యాభారతి పాఠశాలకు చెందిన లక్ష్మణరావు 568 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు.

చెన్నూరు : పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని సుద్దాల గ్రామంలోని జిల్లా పరిసత్ సెకండర పాఠశాల విద్యార్థి ప్రదీప్ 532 మార్కులు సాధించగా, పొక్కూరు పాఠశాలకు చెందిన విద్యార్థి బొడ్డు ఐశ్వర్య 516 మార్కులు, కిష్టంపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి చల్ల మనీషా 509 మార్కులు సాధించారు. కొమ్మె, కిష్టంపేట, పొక్కూరు పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రాధాకృష్ణమూర్తి తెలిపారు.

భీమారం : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మొత్తం 131 మంది విద్యార్థులకు గాను 27 మంది ఉత్తీర్ణత సాధించారు. రుద్రాక్ష్ 546 మార్కులతో మండలంలో ప్రథమ శేణి, శ్రీధర్ 534 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కేజీబీవీ పాఠశాలలో 528 మార్కులతో కృపారాణి తృతీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కనకలక్ష్మీలు అభినందించారు.

దండేపల్లి : మండలంలోని లింగాపూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, మామిడిపెల్లి, కొర్విచెల్మ, గూడెం ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో దుర్గం చిన్నయ్య వెల్లడించారు. వెల్గనూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మ్యాన అక్షయ 571, శ్రీవైష్ణవి 551, దీక్షిత 545 మార్కులు సాధించారు. 43 మంది 500లకు పైగా మార్కులు సాధించారు. ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు అభినందించారు.

మందమర్రిరూరల్: పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని సారా తస్నీమ్ బుధవారం తెలిపారు. చెల్పూరి సిరి 566 మార్కులు, తాండ్ర అక్షరదీపిక 559 మార్కులు, కుడిదల అశ్విక్‌తేజ 559 మార్కులుసాధించినట్లు తెలిపారు. 34 మంది 500లకు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 96.14 శాతం నమోదైందని అధికారులు తెలిపారు. లిటల్ ఫ్లవర్ పాఠశాలలో అక్షిత్ 572 మార్కులు, మహాత్మాజ్యోతి బాపూలే విద్యార్థి భార్గవి 571 మార్కులు, విసూత్న 585 మార్కులు సాధించింది. తవక్కుశ్ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించామని డైరెక్టర్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.

గర్మిళ్ల : మంచిర్యాల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సాయిశ్రీవల్లి 588 మార్కులతో మొదటి స్థానంలో, శ్రీసిరి 586 మార్కులతో రెండవ స్థానంలో, నల్ల అక్షయ 585 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్‌లు అభినందించారు.

కాసిపేట: మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలలతో పాటు దేవాపూర్ డీఏవీ పాఠశాలతో కలిపి 453 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో కేవలం 5గు రు మాత్రమే ఫెయిలయ్యారు. దేవాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని మహిమ 555 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. పది పరీక్షల్లో 269 మంది బాలురు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. 14 పాఠశాలల్లో పది పాఠశాలల్లో బాలికలే పైచేయి సాధించారు. కేవలం 4 పాఠశాలల్లో బాలురు ఆధిక్యం కనబరిచారు.


ఈదురు గాలులు..వడగళ్ల బీభత్సం

● లేచిపోయిన ఇళ్ల పైకప్పులు

●మామిడి పంటకు నష్టం

●ధాన్యాన్ని రక్షించుకునేందుకు రైతుల పాట్లు





బొప్పారంలో నేలరాలిన మామిడి కాయలు ..గుండ్ల సోమారంలో వడగళ్లు

నెన్నెల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) మండలంలో బుధవారం సాయంత్ర వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. అరగంట పాటు వడగళ్లు పడటంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. బలంగా వీచిన ఈదురు గాలులు అపార నష్టం మిగిల్చాయి. గాలి వానకు ఇళ్ల పైకప్పులు లేచిపోగా, కరెంటు స్తంభాలు విరిగిపడ్డాయి. మరో నాలుగైదు రోజుల్లో మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న మామిడి కాయలు నేలరాలయి. ఈ ఏడు అంతంత మాత్రంగా కాత కాయగా ఉన్న కాయలను గాలి వాన ఊడ్చుకెళ్లిందని రైతులు వాపోతున్నారు. కిందపడిన కాయలు పగిలి పనికి రాకుండా పోయాయని చెప్పారు. కోతలు పూర్తి చేసుకొని కల్లాల్లో కుప్పలు పోసుకున్న ధాన్యం రాశులను వర్షం నుంచి రక్షించుకునేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. కవర్లు అందుబాటులో లేని రైతు ధాన్యం తడిసిపోయింది. కోతకొచ్చిన పొలాలు నేలకొరిగి గింజలు రాలిపోయాయి. గుండ్ల సోమారంలో పాపయ్య, చెలిమెటికారి నారాయణ, విష్ణువర్ధన్, దేవయ్యల ఇళ్ల పైనుంచి సిమెంటు రేకులు లేచి పోయాయి. ఇళ్లలో ఉన్న వారు భయాందోళనకు గురయ్యారు. రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ శ్యామలారాంచందర్ డిమాండ్ చేశారు.

భీమారం: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం సాయంత్రం అకాల వర్షం పడింది. దీంతో మామిడికాయలు నేలకొరిగాయి. ధాన్యం చేతికి వచ్చిన పంట కల్లాల్లో తడిసి ముద్ద అయ్యింది. కొంత మంది రైతుల తమ పొలాల్లో ఉన్న పంటను కోయాల్సి ఉండగా నేలమట్టమైంది. ఇటు రైతులకు తీరని నష్టం మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇండోర్ షటిల్ కోర్టు నిర్మాణానికి ఏర్పాట్లు

జైపూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఎస్టీపీపీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య ప్రయోజనాల కోసం ఇండోర్ షటిల్ కోర్టు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి పేర్కొన్నారు. బుధవారం ఎస్టీపీపీ ప్లాంట్‌లో ఉద్యోగుల సౌకర్యార్థం ఇండోర్ షటిల్ కోర్టు నిర్మాణాన్ని ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ షటిల్ కోర్టును స్విమ్మింగ్ పూల్ పక్కన స్థలంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు జేఎన్ సింగ్, ప్రసాద్, మురళీధర్, సముద్రాల శ్రీనివాస్, అఖిల్ కపూర్, ఆజాదు ల్లాఖాన్, వేణుగోపాల్ రావు, అజ్మీర తుకారం, శ్రీనివాస్, మహేందర్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మేక మృతి

మంచిర్యాల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తూరుపల్లి గ్రామానికి చెందిన సీదార్ల శ్రీనివాస్‌కు చెందిన మేక గ్రామ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి మృతిచెందింది. బుధవారం మేతకు వెళ్తున్న మేక విద్యుత్ షాక్‌తో మృతి చెందిందని బాధితుడు తెలిపాడు. మేక విలువ రూ. 14 వేలు ఉంటుందని తెలిపాడు.

ఇంటి వద్దకే సంచార వైద్యం

- పశువుల కోసం 1962 సేవలు
- జిల్లాకు రెండు వాహనాలు కేటాయింపు

6

పిల్లలూ.. జర భద్రం

- వేసవి సెలవులు విషాదంతో ముగియరాదు...
- చెరువులు, కుంటలు బావుల్లోకి ఈతకు వెళ్లవద్దు
- తల్లిదండ్రుల అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ

7

సత్యదేవుడి సన్నిధిలో భక్తుల సందడి



సత్యనారాయణ పూజల్లో పాల్గొన్న భక్తులు

దండేపల్లి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం గూడెం గ్రామ శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా ఆల యానికి అధిక సంఖ్యలో భక్తులు సత్యదే వుడిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేసారు. వంద లాది మంది దంపతులు ఆల యంలో శ్రీసత్య దేవుని వ్రతాలను ఆచరించారు.

●గూడెం హనుమాన్ ఆలయంలో అక్షయ తృతీయ పురస్కరించుకుని గురువారం అధిక సంఖ్యలో హనుమాన్ భక్తులు మాలధారణ చేసారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి స్వాములతో మాల స్వీకరింపజేశారు. ఆల య ఈవో శ్రీనివాస్ భక్తుల సౌకర్యార్థం మం చినీరు అందుబాటులో ఉంచారు.

అధికారులతో గూగుల్‌మీట్ సమావేశం

గర్మిళ్ల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ రాజ్ డైరెక్టర్ బుధవారం గూగుల్ మీట్ ద్వారా జిల్లా పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. నేటి నుంచి ప్రతి గ్రామంలో తడి పొడి చెత్త వేరు చేయాలని, ఉపాధి పనుల్లో పంచాయతీ కార్యదర్శులు భాగస్వాములు కావాలని, అన్ని గ్రామాల్లో ఇంకుడుగుంతల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటే శ్వర్ రావు, బెల్లంపల్లి ఇన్‌చార్జీ డీఎల్‌పీవో సప్దర్ ఆలీ, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపురావు, అజ్మత్ ఆలీ పాల్గొన్నారు.

అంబలి పంపిణీ

మందమర్రిరూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తహ సీల్దార్ కార్యాలయంలో బుధవారం తహ సీల్దార్ సతీష్‌కుమార్ తన సొంత ఖర్చులతో అంబలి పంపిణీని ప్రారం భించారు. పనుల నిమిత్తం కార్యాల యంకు వచ్చే ప్రజలకు ఉచిత అంబలి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్ఐ గణపతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యతకు నిదర్శనం మే డే..

- నేడు 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం
- వేడుకలకు కార్మికులు సన్నద్ధం



మంచిర్యాల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కా ర్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుంది. మే డేను అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు.

కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు...

19వ శతాబ్దంలో పరిశ్రమల్లో పని చేసేందుకు అసంఖ్యాకంగా కార్మికుల అవసరం ఏర్పడింది. పెట్టుబడి దారులు శ్రామికులతో బానిసల్లాగా పని చేయించి అధికాలాభాలు పొందుతుండేవారు. కనీస వసతులైన తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించకుండా కనీసం రోజుకు 16 నుంచి 20 గంటలు పని చేయించేవారు. పని స్థలాల్లో సరైన గాలి, వెలుతురు ఉండేవి కావు. దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారు. ఈ పరిస్థితికి భిన్నంగా, శ్రమదోపిడీ నుంచి బయ టపడేందుకు కార్మికులు తమ హక్కులకోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే మే డే. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పని దినం అమల్లోకి రావడంతో జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం.

హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం...

మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో ఉన్న కొంతమంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించినరోజు. ప్రజల శ్రమను రోజులతరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే.. మా శక్తికి కూడా పరిమితులుంటాయి....ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మికవర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారు. చికాగోపోరాటం కంటే ముందే భారత దేశంలో కలక త్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్‌లో 1862లో సమ్మె చేశారు. అప్పటి వరకు రైల్వే కార్మికులు 10 గంటలు పని చేసేవారు. అయితే ఆ పోరాటం విస్తృతస్థాయిలో ప్రజాపోరుగా మారక పోవడంతో ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటి నుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. 1923లో మొదటిసారిగా భారత దేశంలో మే డేను పాటించారు. అప్పటి నుంచి ప్రతి యేడు కార్మికులు ఐక్యంగా మే డేను పాటిస్తున్నారు. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మిక వర్గాలు కార్మిక చట్టాల అమలుకు నోచుకోవడం లేదు. మార్కెట్‌లో శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉం దో అక్కడే కంపెనీలు పెట్టేవారు. అమెరికాలో ఉన్న కంపెనీలు అక్కడ ప్రజా చైతన్యం ఉన్నది కాబట్టి... కార్మిక చట్టాలు అమలుకానటువంటి...

మిగతా 7లో..

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఇతర అధికారులు

నస్పూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహా న్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి జిల్లా అధికారులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు, మిల్లులకు, గోదాములకు తరలింపు, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, అకాల వర్షాలు, ఎండ తీవ్ర త దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రైతు సం క్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ధాన్యం కొనుగో లు కేంద్రాలను ప్రారంభించామన్నారు. కేంద్రాల్లో అవసరమైన టార్పాలీ న్‌లు, గోనె సంచులు అందుబాటులో ఉంచామన్నారు. అకాల వర్షాలు, వడగాలు పట్ల జాగ్రత్తలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో సంబం ధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

మిల్లర్లు ధాన్యం త్వరగా దింపుకోవాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



మిల్లర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్

లక్షెట్టిపేట, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యంను మిల్లర్లు త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం లక్షెటిపేట మండలంలోని కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్‌మిల్లులను కలెక్టర్ సంభందిత అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన రైస్‌మిల్లులకు తరలిస్తారన్నారు. మిల్లుల యజమా నులు ఎట్టి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా ఎక్కువ మంది హమాలీలను పెట్టుకుని ధాన్యం దింపుకోవాలని సూచించారు. గన్నీ బ్యాగులు పక్కదారి పట్టకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ మోతీలాల్, తహసీల్దార్ దిలీప్ కుమార్ ఉన్నారు.

నాణ్యమైన ధాన్యాన్నే కేంద్రాలకు తేవాలి

- అదనపు కలెక్టర్ మోతిలాల్

నస్పూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ ఓ ప్రకటనలో తెలిపారు. 2024-25 కొనుగోలు కేంద్రాలకు రైతులు తప్ప, తాలు, మట్టిగడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. దీని కోసం కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్స్, తేమ పరికరాలు, హస్క్ రీమూవల్ తదితర వాటిని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. వేసవి ఎండల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందు బాటులో ఉంచామన్నారు.

పదోతరగతి ఫలితాల్లో బాలికల హవా

రాష్ట్రంలో 17వ స్థానం

మంచిర్యాలక్రైం, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో బాలికలదే పై చేయిగా ఉంది. మంచిర్యాల 17వ స్థానంలో నిలువగా బాలికలదే హవా కొనసాగింది. మొత్తం 9,100 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 8861 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 96.54శాతంతో రాష్ట్రంలో 17వస్థానంలో నిలిచింది. బాలురు 96.14శాతం కాగా, బాలికలు 96.96 శాతంతో బాలికలు ముందులో ఉన్నట్లు మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య తెలిపారు.



నస్పూర్: నస్పూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కస్తూర్బా విద్యాలయాల్లో పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. కస్తూర్బా పాఠశాలలో 44 మంది విద్యార్థులు ఉండగా మొత్తం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ మౌనిక తెలిపారు. ఇందులో బి. అక్షర 537మార్కులు సాధించిందన్నారు.. తీగల్‌పహడ్ జిల్లాపరిషత్ పాఠశాలలో ఇంగ్లీషు మీడియం 39మంది విద్యార్థులకు గాను 38 మంది ఉత్తీర్ణత సాధించగా ప్రసన్నకుమార్ 544 మార్కులు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం రామన్న తెలిపారు. తెలుగు మీడియంలో 15మంది విద్యార్థులకు గాను 13మంది పాసయ్యారని తెలిపారు. నస్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 34 మంది విద్యార్థులకు గాను 32మంది ఉత్తీర్ణత సాధించారని, ముహాసబ్రిన్ 530 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు దామోదర్ తెలిపారు. సీతారాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 15మంది విద్యార్థులకు గాను 13మంది ఉత్తీర్ణుల య్యారని ప్రధానోపాధ్యారాలు పద్మజా తెలిపారు.

ఎస్సెస్సీ ఫలితాల్లో మిమ్స్ ప్రభంజనం



ఏ1 గ్రేడ్ సాధించిన విద్యార్థులతో మిమ్స్ కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు

మంచిర్యాలక్రైం, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో మిమ్స్‌ప్లే అండ్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మంచిర్యాల జిల్లాల్లోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి నందుకు విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీని వాస రాజు, డైరెక్టర్స్ ఉపేందర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, విజయ్‌కుమార్, ప్రిన్సిపల్ సంగీత విద్యార్థులను అభినందించారు. విజయం సాధించడానికి మంచి ప్రణాళికతో బోధించిన అధ్యాపకుల ను కరస్పాండెంట్ కొనియాడారు. మంచి ఫలితాలు సాధించిన వారిలో ఏ1గ్రేడ్ కె. త్వరిత, 581/600, కుశాల్ 580/600, కె. వర్షిత 580/600, ఎ. సాయిగణేష్ 578/600, కె. హర్షిత పటేల్ 574/600, ఆర్. స్నేహిత 574/600, ఎం వైష్ణవి 574/600, ఎం. హర్షిణి 573/600, పి. హాసిని 561/600, రిస్వితశ్రీ 568/600 మార్కులను సాధించి మిమ్స్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు.

కేజీబీవీ సమ్మర్ క్యాంప్ విజయవంతం చేయాలి

- డీఈవో యాదయ్య

మంచిర్యాలక్రైం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ సమ్మర్ క్యాంప్‌ను విజయవంతం చేయాలని డీఈవో యాదయ్య అన్నారు. బుధవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 3 నుంచి కేజీబీవీ విద్యార్థులకు జరిగే సమ్మర్ క్యాంప్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయా లన్నారు. సమ్మర్‌క్యాంప్‌ను కస్తూర్బా బాలికల విద్యాలయం నస్పూర్‌లో నిర్వహిస్తామన్నారు. ప్రతికేజీబీవీ నుం చి విద్యార్థులను క్యాంప్‌కు పంపాలని సమ్మర్ క్యాంప్‌తో విద్యార్థులకు పెయింటింగ్, డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లీషు, స్పీడ్ మ్యాథమెటిక్స్, కంప్యూటర్‌లో మెళకువలు, ఆటలు, యోగలలో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. డీఈవోతో పాటు సెక్టోరియల్ అధికారులు యశోధర, చౌదరి సత్యనారాయణమూర్తి, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

4న మెగా వైద్య శిబిరం

నస్పూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) :నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వ ర్యంలో రెనెహాస్పిటల్(కరీంనగర్) సౌజన్యంతో 4తేదీ ఆదివారం ఉచిత మెగా మల్టీ స్పెషాలిటి వైద్య శిబిరం నిర్వహి స్తునట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి. రవి, హాస్పిటల్ జనరల్ మేనేజర్ బంగారి పవన్ ప్రసాద్‌లు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం వైద్య శిబిరం సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

ఉచిత వైద్యశిబిరం ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగుతుందన్నారు. వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రెనె హాస్పిటల్ ఎగ్జి క్యూటీవ్ అభిలాష్ రెడ్డి, కో ఆర్డినేటర్ సుధాకర్ ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూలో మండల వాసి ప్రతిభ

లక్షెట్టిపేట, ఏప్రిల్ 30(ఆంధ్ర జ్యోతి): లక్షెట్టిపేట మండలం హన్మంత్‌పల్లి గ్రామానికి చెందిన కల్లెపల్లి రాందాస్ కుంగ్‌ఫూలో ప్రతిభ కనబర్చి బ్లాక్‌బెల్ట్ సాదించాడు. హైదరా బాద్‌లో ఏప్రిల్ 27,28తారీకుల్లో డిఫెన్స్ అకాడమి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియన్ గ్రాండ్ మాస్టర్ మదనయ్య నిర్వహించిన కుంగ్‌ఫూ, మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్ బెల్టు విభాగాల్లో 3వ డాన్ సాధించి ప్రతిభ కనబరిచాడు. రాందాస్‌ను బుధ వారం ఇండియన్ గ్రాండ్ మాస్టర్ మదనయ్యతో పాటు కుంగ్‌ఫూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి, ప్రధానకార్యదర్శి రాజారావు, అభినందించి ప్రశంసాపత్రాన్ని అంద జేసారు.

భూ భారతి ద్వారానే సమస్యల పరిష్కారం

- కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని తద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్ (షాదీఖాన)లో బుధ వారం భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన చట్టం ద్వారా రైతులకు భూమి హక్కు రికార్డుల్లో తప్పుల సవరణ అవకాశం కల్పించామన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల పూర్తి వివరాలతో సర్వే చేసి మ్యాప్ తయారు చేస్తారన్నారు. వారసత్వంగా వచ్చిన భూ ములకు విరాసత్ చేసే ముందు సమగ్ర విచారణ జరిపి పట్టా చేస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. రైతులకు భూమిపట్టా, లావన్ పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్టప్రకారం చర్యలు తీసుకుం టామన్నారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ మోతిలాల్, రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అనిత, తహసీల్దార్ రఫతుల్లా, రైతులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో భూభారతి సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్